క్లుప్తంగా

విద్యార్థులకు శిక్షణ తరగతులు


శిక్షణ తరగతుల్లో విద్యార్థులు

టెక్కలి: పాఠశాలలకు దసరా సెలవుల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక శాఖా గ్రంథాలయాధికారి బి.రూపావతి కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రంథాలయంలో ఆదివారం నుంచి వివిధ అంశాలపై శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించారు.

మల్లన్న సన్నిధిలో ధర్మ ప్రచార వారోత్సవాలు


పూజలు చేస్తున్న దువ్వాడ వాణి, ఆలయ సిబ్బంది

టెక్కలి: దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రావివలస మల్లన్న సన్నిధిలో ఆదివారం నుంచి ధర్మ ప్రచార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి ముఖ్యఅతిథిగా హాజరై మల్లన్నకు ప్రత్యేక పూజలు చేశారు. కాపు తెంబూరు దత్తపీఠం స్వామిజీ నిర్విషయానంద స్వామిజీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. అనంతరం మల్లన్నకు భస్మోధకంతో అభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆలయన ఇన్‌చార్జి ఈవో ప్రసాద్ బాబు, సర్పంచ్ ఎస్.బాలకృష్ణ, గ్రామపెద్దలు ఎస్.సుధాకర్, యోగా గురువు జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ


మృతిని కుటుంబానికి పరామర్శిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు యదళ్ల పాపారావు ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను మంత్రి సీదిరి అప్పలరాజు ఆదివారం పరామర్శించారు. పాపారావును పరామర్శించిన వారిలో పీఏసీఎస్ అధ్యక్షులు దువ్వాడ మధకేశ్వరరావు, పార్టీ నాయకులు బమ్మిడి మోహన్‌రావు, ఉంగ సాయి, పైల చిట్టి, మామిడి గోపి, బగాది హరిశంకర్, ఎస్.గౌతమ్, ఎస్.నీలాచలం ఉన్నారు.

సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన


భూమి పూజ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పంచాయతీ బుడ్డేపుపేట ఎస్సీ వీధిలో జెడ్పీ నిధులు రూ.5 లక్షలతో సామాజిక భవనం నిర్మాణానికి సర్పంచ్ పిట్ట శశిరేఖ ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు పిట్ట మామయ్యరెడ్డి, ఉప సర్పంచ్ నర్తు తేజయ్య, ఆశి పేరయ్య, దక్కత హరి, మన్మధరావు, పురుషోత్తం, ఆదినారాయణ, వీఆర్వో సోమయ్యలు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ


పరామర్శలో పిరియా విజయ తదితరులు

కవిటి: మండల జగనన్న సచివాలయాల (జేసీఎస్) కన్వీనర్ జల్లు యుగంధర్ కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ ఆదివారం పరామర్శించారు. పెద్దజల్లుపుట్టుగలో యుగంధర్ తండ్రి జగ్గారావు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో జగ్గారావు చిత్రపటానికి ఆమె పుష్పాంజలిఘటించారు. అనంతరం యుగంధర్ కుటుంబసభ్యులకు పరామర్శి సానుభూతి తెలియజేశారు. నాయకులు బెందాళం జయప్రకాష్, జల్లు నరేష్, బదకల భాస్కరరావు ఉన్నారు.

నేడు బూరగాంలో వైద్య శిబిరం

టెక్కలి: బూరగాం గ్రామ సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి జరగనున్న ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జగన్మాతా కాపాడమ్మా


టెక్కలిలో అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువెళ్తున్న భక్తులు


టెక్కలి రూరల్: బాలత్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు


కవిటి: రాజపురం బస్టాండ్‌లో పూజలందుకుంటున్న అమ్మవారు


టెక్కలి: ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఆకట్టుకుంటున్న అమ్మవారి అవతరాల విగ్రహాలు

- ప్రారంభమైన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు
- పలు చోట్ల దుర్గామత విగ్రహాల ప్రతిష్ట
- ఉత్సాహంగా ఊరేగింపులు
- అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. దుర్గామాత విగ్రహాలను ఉత్సవ కమిటీ సభ్యులు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి మండపాల్లో కొలువు తీర్చారు. దేవీ పీఠాలు, ఆలయాల్లో అమ్మవారికి క్షీరాభిషేకాలు, విశేషపూజలు, పీఠార్చనలు, కుంకుమ పూజలు, దుర్గాభవానీ దీక్షలు, భజన కార్యక్రమాలు జరిగాయి. మహిళలు అమ్మవారికి కుంకుమపూజలు, అర్చనలు చేశారు. జగన్మాతా చల్లంగా కాపాడమ్మా అంటూ మొక్కులు తీర్చుకున్నారు.

టెక్కలి: పట్టణంలో దసరా వేడుకలు ఘనంగా ఆరంభమయ్యాయి. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో అమ్మవారి విగ్రహాలను కొలువుంచారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్, బాలాజీనగర్, కచేరీవీధి ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారి అవతారాల విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి.

టెక్కలి రూరల్: స్థానిక భవానీగర్‌లో శివదుర్గ దేవి సమేత శ్రీమరకత లింగేశ్వరస్వామి ఆలయంలోని శివదుర్గా దేవి అమ్మవారు దేవి నవరాత్రుల్లో భాగంగా బాలత్రిపురసుందరీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

కవిటి: ఉద్దానం ప్రజల ఆరాధ్యదైవం కవిటిలో వెలసిన చింతామణి అమ్మవారికి పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గొండ్యాలపుట్టుగలో వెలసిన భూలోకమాత ఆలయం, కవిటి, రాజపురం గ్రామాల్లో వెలసిన కనకదుర్గాలయాల్లో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు బాలత్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రాజపురం బస్టాండ్, కవిటి బస్టాండ్‌లలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి విగ్రహాలు శోభాయమానంగా దర్శనమిస్తున్నాయి.

కంచిలి: కంచిలిలోని కంచమ్మతల్లి ఆలయం, స్థానిక రైల్వేస్టేషన్ ప్రాంగణంలో కంచమ్మతల్లి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దుర్గాపూజ ఉత్సవాలను, మఠం సరియాపల్లిలో స్థానిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో దుర్గాపూజ ఉత్సవాలను ప్రారంభించారు. ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు.

స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో..

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం గ్రామ దేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభయ్యాయి. అమ్మవారికి అభిషేకాలు, తైల, సిందూర మర్దన, అలంకరణ సహస్ర నామార్చనతో ప్రత్యేక పూజలు చేశారు. తొలిరోజున అమ్మవారు 'శైల పుత్రిక'గా భక్తులకు దర్శనం ఇచ్చారు.

సోంపేట: మామిడిపల్లి, ఇస్కలపాలెం, కొర్లాం, సోంపేట, బారువ తదితర గ్రామ పంచాయతీల్లో దుర్గాదేవి మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తులు అమ్మవారిని దర్శిచుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురం బస్టాండ్ కూడలిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా, స్థానిక సర్పంచ్ నర్తు వరప్రసాదరావు, ఎంపీటీసీ సభ్యుడు ప్రేమ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జంట పట్టణాల్లో..

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 19వవార్డు సూదికొండలో దేవినవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శిష్టు గోపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ శిష్టు బృందావతి, రెండో వార్డు కౌన్సిలర్ బడగల సుజాత పాల్గొన్నారు. కాశీబుగ్గ కన్యకా పరమేశ్వరి ఆలయంలో కూడా దసరా మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. జామి నాని దంపతులు తొలిపూజ చేశారు. కాశీబుగ్గ వైశ్య సంఘం అధ్యక్షుడు దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పెంట శ్రీను, జాయింట్ ట్రెజరర్ జామి రమేష్, యువజన సంఘం అధ్యక్షుడు కోట్ని విజయ్, వడ్డీ వెంకీ ఆలయ కమిటీ బరాటం కాశీ అధ్వర్యంలో దేవీ నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి.

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి, బైపల్లి, గుణుపల్లి, డోకులపాడు, కిడిసింగి తదితర గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. అక్కుపల్లిలో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.


కంచిలి: మఠంసరియాపల్లిలో పూజలందుకుంటున్న అమ్మవారు


ఇచ్ఛాపురం: పూజలు చేస్తున్న భక్తులు


సోంపేట: ఇస్కలపాలెంలో పూజలు అందుకుంటున్న దుర్గాదేవి


ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో పూజలందుకుంటున్న అమ్మవారు


కాశీబుగ్గ కన్యాకాపరమేశ్వరి ఆలయిలో ఉత్సవ శోభ


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో కొలువుదీరిన అమ్మవారి విగ్రహలు


కాశీబుగ్గ: సూదికొండలో అమ్మవారిని దర్శించుకున్న కౌన్సిలర్లు సుజాత, బృందావతి, శిష్టు గోపి

వైఎస్సార్‌సీపీ కార్యాలయం నిర్మాణానికి భూమిపూజ


భూమి పూజ చేస్తున్న రమణారావు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ ఏడో వార్డు చినబడం గ్రామంలో నిర్మించనున్న వైఎస్సార్‌సీపీ కార్యాలయం పనులకు ఆదివారం భూమిపూజ జరిగింది. కౌన్సిలర్ దువ్వాడ సత్యవతి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి సీదిరి అప్పలరాజు చేస్తున్న అబివృద్ధి కార్యక్రమాలను చూసి ఆయనకు అండగా ఉండాలని వార్డులో కార్యాలయం నిర్మాణానికి ముందుకు వచ్చామని చెప్పారు. కార్యక్రమంలో ఏడో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దువ్వాడ రమణారావు, బూత్ కన్వీనర్లు అట్టాడ ప్రసన్నకుమార్, జర్జాడ దేవానంద్, గృహ సారథులు కోత శ్రీనివాస్, సనపల రవికిరణ్, భూపతి శ్రీదేవి, జంకపల్లి సుధాకర్, సీనియర్ నాయకులు సనపల అప్పారావు, కోత గంగాధర్, డిక్కల గోపి, అంపోలు ప్రసాదరావు, భూపతి భీమారావు ఉన్నారు.

మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మాదిగల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేపడుతున్న మహాపాదయాత్రను విజయవంతం చేయాలని వక్తలు కోరారు. ఈ మేరకు పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ హరిజన వీధిలో పోస్టర్ ఆవిష్కరణ జిల్లా ఎంఆర్‌పీఎస్ నాయకులు ఉర్నాన అప్పలరాజు ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల వర్గీకరణ ఏ,బీ,సీ,డీలుగా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మీల జోగారావు, నేతాజీ, చంద్రయ్య, సింహాచలం, పాపారావు, సుగుణారావు, కృష్ణారావు, శంకరరావు, ఈశ్వరరావు, మహిళ నాయకులు నీలవేణి, అప్పలమ్మ, సుందరమ్మ, జానకమ్మ, ఈశ్వరమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఆడపిల్లలకు అండగా ఉంటామని ప్రతిజ్ఞ


డొంకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

ఇచ్ఛాపురం రూరల్: తామూ ఆడపిల్లలమేనని, ఆడపిల్లలకు ఎటువంటి కష్టం రానివ్వకుండా కంటికి రెప్పలా కాపాడుతామని మహిళలు ప్రతిజ్ఞ చేశారు. జాతీయ బాలికల వారోత్సవాలు సందర్భంగా ఆదివారం 21 పంచాయతీల్లో మహిళా సంఘ ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వెలుగు ఏపీఎం సనపల ప్రసాదరావు బాలికల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆడపిల్లను ఉన్నత విద్య వరకు చదివిస్తామని, 18 ఏళ్లు నిండిన తరువాత వారికి వివాహం చేస్తామని, వారికి అన్ని రంగాల్లో ప్రాధాన్యం కల్పించేటట్లు చర్యలు తీసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

కానిస్టేబుల్ రక్తదానం


రక్తదానం చేస్తున్న కానిస్టేబుల్ ముకుంద

సోంపేట: సోంపేట సర్కిల్ పరిధిలోని కంచిలి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ముకుంద రక్తదానం చేసి ఓ ప్రాణాన్ని కాపాడాడు. సోంపేట పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన డొక్కరి బాలయ్య ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ అత్యవసరంగా బీ– పాజిటివ్ రక్తం కావలసి వచ్చింది. ఈ విషయం స్థానిక ఎస్సై బి.హైమావతికి తెలియడంతో వెంటనే స్పందించి గతంలో సోంపేటలో విధులు నిర్వహించిన ముకుందకు తెలియజేసింది. ఆయన స్పందించి సకాలంలో రక్తం అందజేయడంతో బాలయ్య ఆరోగ్యం కుదుటపడింది. దీంతో అతని సభ్యులు ఎస్సైకు, రక్తదాత కానిస్టేబుల్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

కొత్తమ్మతల్లి ఉత్సవ ఏర్పాట్లు పరిశీలన


: క్యూలైన్లు పరిశీలిస్తున్న ప్రసాదబాబు

కోటబొమ్మాళి: మండల కేంద్రంలో మంగళవారం నుంచి జరగనున్న కొత్తమ్మతల్లి ఉత్సవ ఏర్పాట్లను సోంపేటకు చెందిన దేవదాయశాఖ అధికారి ప్రసాదబాబు ఆదివారం పరిశీలించారు. క్యూలైన్స్లు, టెంట్లు, మంచినీటి ఏర్పాట్లు ఎలా ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన వెంట ఆలయ సిబ్బంది రామచంద్రరావు ఉన్నారు.

దుర్గమ్మకు ఎమ్మెల్సీ పూజలు


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

సోంపేట: సోంపేట మేజర్ పంచాయతీలో పట్టుశాలి వీధిలో ఏర్పాటు చేసిన దుర్గా మండపాన్ని ఎమ్మెల్సీ నర్తు రామారావు ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పార్టీ నాయకులు నర్తు చామంతి, తడక జోగారావు, ఇప్పిలి క్రిష్ణారావు, పాడుగు కామేష్, గిరిబాబు ఆయన వెంట ఉన్నారు.

శ్మశానవాటికలో జంగిల్ క్లియరెన్స్


పిచ్చిమొక్కలను తొలగిస్తున్న దృశ్యం

కంచిలి: ఎస్.ఆర్.సి.పురం శ్మశానవాటికలో జంగిల్ క్లియరెన్స్ పనులను ఆదివారం చేపట్టారు. సర్పంచ్ డొక్కరి తులసి బలరాం పర్యవేక్షణలో జేసీబీని ఏర్పాటుచేసి బాగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు.

యువకుల రక్తదానం


రక్తదానం చేస్తున్న దృశ్యం

కవిటి: రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలుగా మారాలని వక్తలు పిలుపునిచ్చారు. కవిటి కేంద్రంగా పనిచేస్తున్న ఏపీజే అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక మంగళవారం సంత సమీపంలో రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. పలాసకు చెందిన ప్రాణదాత ఫౌండేషన్ సంస్థ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 25 యూనిట్ల రక్తం సేకరించామని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.

విశాఖకు ప్రత్యేక బస్సులు

కాశీబుగ్గ: దసరా పండుగ సందర్భంగా పలాస ఆర్టీసీ డిపో నుంచి విశాఖపట్నం, విజయవాడకు సాధారణ చార్జితో ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు పలాస డిపో మేనేజర్ ఆర్.సీతారామనాయుడు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పలాస డిపో నుంచి ప్రతి 15 నిమిషాలకు పలాస నుంచి విశాఖకు బస్సులు నడుస్తాయని.. అలాగే విశాఖపట్నం నుంచి పలాసకు కూడా బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు. అలాగే విజయవాడకు సైతం బస్సులు నడుపుతున్నామన్నారు.

గడప గడపలో సంక్షేమం

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- మామిడిపల్లిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'


ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న చైర్‌పర్సన్ పిరియా విజయ

సోంపేట: రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమం చేరువైందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. ఏ గడపకు వెళ్లిన లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. మామిడిపల్లి సచివాలయం 1, 2 పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి నాలుగన్నర సంవత్సరాల్లో చేకూరిన లబ్ధిని తెలియజేసి బ్రోచర్లు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి పార్టీలకు అతీతంగా అందుతున్నాయన్నారు. పారదర్శక పాలన పరిపాలన సాగిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గతంలో సంక్షేమ పథకాలు కావాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని.. ప్రస్తుతం ఇంటి వద్దకే వలంటీర్లు వచ్చి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని గుర్తు చేశారు. సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, దున్న మాధవరావు, పార్టీ నాయకులు జి.తాతారావు, పాతిన నాని, జి.లింగరాజు, దున్న దుర్యోధన, నర్తు మోహనరావు, జి.భీమారావు, వై.భీమారావు పాల్గొన్నారు.

కిల్లంశెట్టి కుటుంబానికి పరామర్శ


హరికృష్ణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న నాయకులు

మందస: తొలితరం రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కిల్లంశెట్టి హరికృష్ణ ఇటీవల మృతి చెందారు. దీంతో అతని కుటుంబ సభ్యులను శ్రీకాకుళం జిల్లా కళింగ వైశ్య సంఘం ప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు హరికృష్ణ మృతి తీరనిలోటన్నారు. సమాజ సేవకునిగా పలు మంచి కార్యక్రమాలు చేశారని, 25 ఏళ్లపాటు సర్పంచ్‌గా మందస పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. హరికృష్ణ మృతికి సంతాపంతో పాటు కుమారుడు నరేష్‌కు సానుభూతి తెలియజేశారు. కళింగ వైశ్య నాయకులు బోయిన గోవిందరాజులు, మల్లా శ్రీనివాస్, కోరాడ రాజేశ్, పూనా సంతోష్‌కుమార్, తంగుడు సంతోష్‌కుమార్, జామి వెంకటరావు, హరిగోపాల్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోట్ని విజయ్‌కుమార్, సాధికార సమితి రాష్ట్ర డైరెక్టర్లు, సభ్యులు ఉన్నారు.

కలాంకు ఘనంగా నివాళి


సంతబొమ్మాళి: కలాం చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


వజ్రపుకొత్తూరు: అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సంతబొమ్మాళి: మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 92వ జయంతిని స్థానిక శాఖాగ్రంథాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వజ్రపుకొత్తూరు: గోవిందపురంలో కలాం జయంతిని నిర్వహించారు. కలాం ప్రపంచం మెచ్చిన గొప్ప దార్శనికుడని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గొల్లపల్లి లక్ష్మణరావు అన్నారు.